నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | అక్టోబర్ 01. 2024 | www.navatelangana.com

మల్టీపర్పస్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ- మహబూబ్ నగర్
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా డ్రస్సులు ,సబ్బులు, నూనెలు, గ్లౌ జులు చెప్పులు బూట్లు ఇవ్వడం లేదని ఆరోపించారు.నెలనెలా జీతాలు కూడా రాక ఇబ్బందులపాలైతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు నెలల జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఇస్తున్న జీతాలు 9500 రూ సరిపోవడంలేదన్నారు. జీతాలు 26 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్ష కార్యదర్శులు మైబు ,నారాయణ, చంద్రమ్మ మైసమ్మ కొండన్న ,నాగయ్య, వెంకటయ్య, నర్సింలు, రాఘవేందర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వెల్గొమ్ములకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించండి

నవ తెలంగాణ మిడ్జిల్
వెలుగోముల, అయ్యవారిపల్లి చిలువేరు గ్రామాలకు మహేశ్వరం డిపో నుండి బస్సు సౌకర్యం కల్పించాలని మండలంలోని వేల్గొమ్ముల గ్రామానికి చెందిన నాయకులు ఎండి బాబా, వెంకటేష్, శ్రీధర్, సాయన్న ,వీరాజీ ,బాబు, శేఖర్ రెడ్డి, నాగయ్య, మధునాకర్ రెడ్డి, గోపిరెడ్డి, సోమవారం మహేశ్వరం అధికారులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మహేశ్వరం డిపో బస్సు రాణి పేట వరకు వస్తుందని, వెల్గొమ్మాల గ్రామం వరకు వస్తే ఆర్టీసీకి లాభాదాయకం వస్తుందని కోరారు. హైదరాబాదు వెళ్లడానికి వివిధ గ్రామాల చెందిన ప్రజలు సౌకర్యం కూడా అందుబాటులోకి వస్తుందని హైదరాబాదులో చదువుకుంటున్న పిల్లలకు కూడా సౌకర్యం ఉంటుందని వారు కోరారు.

సహకార బ్యాంకు ద్వారానే రుణాలు మంజూరు.

నవతెలంగాణ- నవాబ్‌పేట
మండల కేంద్రము లోని ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం యన్మంగండ్ల కార్యాలయంలో పీఏసీ ఎస్ చైర్మన్ మాడెమోని నర్సిం హులు ఆధ్వర్యంలో సర్వసభ్య సమా వేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ద్వారా రైతుల సభ్యత్వాలు రైతులకు సబ్సిడీ ఎరువుల పంపిణీ వార్షిక ఆదాయం లావాదేవీల ఖర్చుల గురించి తణిఖీ నిర్వహించారు.రుణమాఫీ ,కొత్త రుణాలు ఇవ్వడం,దీర్ఘకాలిక రుణాలను వసూలు చేయుట జరుగుతోందన్నారు.సీఈఓ హన్మంతు, తనిఖీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, గండు చెన్నయ్య ,లక్ష్మయ్య ,పాశం కృష్ణయ్య ,యాదయ్య యాదవ్, ప్రతాప్ డైరెక్టర్లు రైతులు హాజరయ్యారు.

ప్రశ్నించే గొంతుకను తొక్కాలని చూస్తే తీవ్ర పరిణామాలు..

- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్



బీసీల పక్షాన పోరాడితూ బీసీల గొంతుకను వినిపిస్తూ తెలంగాణ వ్యాప్తంగా బీసీ భావజాలాన్ని విస్తరిస్తున్న తీన్మార్ మల్లన్న పై కేసులు పెట్టడాన్ని బీసీ సమాజ్ తీవ్రంగా ఖండిస్తుందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. సోమవారం ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులతో కలిపి విలేకరులతో మాట్లాడుతూ 2 శాతం లేని వారికి 10 శాతం ఈడబ్ల్యూఎస్ అవసరమా అని ప్రశ్నించారు.కుల గణన చేయకుండా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ముందుకు వెళ్తే రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బుచ్చిబాబు, మాజీ ఎంపిటిసిలు గోపాల్, వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యం, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ సభ్యుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యేసు క్రీస్తూ మార్గంలో నడుద్దాం

నవ తెలంగాణ మహబూబ్ నగర్
యేసు క్రీస్తూ మార్గంలో నడుద్దామని పాస్టర్ సిలువగంటి చాగంటి అన్నారు. జిల్లా కేంద్రంలోని సద్దలగుండులో సోమవారం రక్షణ దుర్గం, జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ సంయుక్త అధ్వర్యంలో దైవసేవకుల ఉమ్మడి జిల్లా వేదిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్ ప్రసంగించారు. యేసు క్రీస్తూ నిజమైన రక్షకుడని, ప్రేమతో మనం జీవించాలని, ఐక్యతతో నడుచుకోవాలన్నారు. ప్రభువైన క్రీస్తూ బోధనలు మంచి, చెడు, విచక్షణ, జ్ఞానం, సమతుల్యత ఉన్న జీవితాలు కలిగి ప్రతి ఒక్కరిని సన్మార్గంలో నడిపించే విధంగా మీ సంఘ పరిచర్యలో ఉండాలన్నారు. ఇతరుల పట్ల ప్రేమ స్వభావంతో ఉండాలన్నారు.అనంతరం దైవ సేవకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సమావేశంలో ఆర్.జాన్,ప్రసాద్,దాసరిశామ్యూల్, దేవదాస్, జ్యోతిబాబు, దాసరి సుందర్, డీఆర్.వీ.ప్రసాద్, క్రాంతికిరణ్, కృపాదానం, మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ ఫీవర్ పై అవగాహన

నవతెలంగాణ- మహబూబ్ నగర్
ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాల మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలు పెరుగుతున్న దృష్ట్యా మైక్రోబయాలజీ విభాగం సిబ్బంది ,,స్టూడెంట్స్ సోమవారం డెంగ్యూ జ్వరం పై అవగాహన నిర్వహించారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రోగ్రాం చైర్మన్ ప్రొ.వి.రాజేంద్రప్రసాద్ హైలైట్ చేశారు. మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ జె. శ్రీదేవి డెంగ్యూ జ్వరాన్ని అరికట్టడానికి అవేర్‌నెస్ ప్రోగ్రామ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.రోగ కారకాల గురించి, వైరస్ లను వ్యాప్తి చేయడంలో దోమల పాత్ర, సంకేతాలు రోగనిర్ధారణ లక్షణాలు ఉంటా యన్నారు. ముఖ్యంగా దాని నివారణ చర్య గురించి, మన చుట్టూ ఉన్న పరిశుభ్రతను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో,చెత్తను శుభ్రపరచడం అంతే ముఖ్యమని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.వి. పద్మ అనురాధ, అమీనాబేగం, సిబ్బంది, స్టూడెంట్స్ ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ మిడ్జిల్



మండల కేంద్రం చెందిన బాలమ్మ అనారోగ్యానికి గురై సోమవారం చనిపోవడంతో వ్యాపార సంఘం ఆధ్వర్యంలో అంత్యక్రియలకు రూ.ఐదు వేల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. బాలమ్మ మరణం కుటు ంబానికి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో వ్యాపార సంఘ సభ్యులు కృష్ణ , రాజేశ్వర్ ,శేఖర్, జహీర్‌బస్టాండ్,కృష్ణ గౌడ్, కేశవ్, శ్రీనివాసులు, బాలనారాయణ, భాస్కర్ ఆచారి పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలో తిర్మలపూర్ గ్రామపంచాయతీలో మేకల వీర మల్లయ్య(50),కల్లేపల్లి గ్రామపంచాయతీలోని బచ్చిరెడ్డి కుంట తండాలో కాట్రావత్ మంగ్లీ(85) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, చుక్క మల్లయ్య, చుక్క రామచంద్రయ్య, పెరుమల్ల నర్సింహులు శ్రీనివాస్ రెడ్డి, పోలేపల్లి నర్సింలు, వెంకటేష్ ,చందర్, బిచ్యా, భీమ్లా, కిషన్, రమేష్, శ్రీను, గోపి, జన్యా రమేష్, శంకర్, తండావాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏచూరి సంస్మరణ సభ



నవతెలంగాణ- మహబూబ్‌నగర్
సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ మంగళవారం నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం)జిల్లా కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించే సభకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎంపీ మధు, మాజీ ఎమ్మెల్సీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు జిల్లా కమిటీ వెల్లడించింది.కవి వాగ్దేవి కారుడు ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న, స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జై మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి శ్రీనివాస్ గౌడ్ జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ రవి కుమార్, ప్రభుత్వ న్యాయవాది బి.జనార్ధన్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలా కిషన్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆర్.రామ్ రెడ్డి హాజరౌతున్నట్టు జిల్లా కమిటీ తెలిపింది.ఈసభకు జిల్లాలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు భారీ ఎత్తున పాల్గొనాలి విజ్ఞప్తి చేశారు.

నెరవేరని సొంతింటి కల

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించింది.దసరా పండగ నుండి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్న ఆలోచనలో పాలకలు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు కావస్తున్న స్వరాష్ట్రంలోనే సొంతింటి కల నెరవేరలేదు. నేటికి తాటాకు, పెంకుటిళ్లు, అటవీ గడ్డితో ఏర్పాటు చేసిన ఆవసాలలోనే తల దాచుకుంటున్నారు. గతంలో చేసిన కుటుంభ సమగ్ర సర్వే ఇచ్చిన నివేదిక ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఐదు లక్షల మందికి స్వంత ఇళ్లు లేవు.గత ప్రభుత్వం రెండు పడకల గదుల పేరుతో పట్టణంలో నిర్మించిన ఇండ్లను సైతం పేదలకు పంచలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సొంతింటి నిర్మాణం పేరుతో దసరా నుండి కమిటీలు వేసి లబ్ధిదారలను ఎంపిక చేయాలని అంటోంది.ఇప్పటికైనా పేదలలకు సొంతింటి కల నెరవేరాల చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

- ఆవాసాలు లేని ఐదు లక్షల మంది పేదలు
- నేటికీ పెంకుటిళ్లు, అటవీ గడ్డితోనే గుడిసెలు
- ఇందిరమ్మ ఇళ్ల తర్వాత నిర్మాణాలకు నోచుకోని వైనం
- అధికారికంగా లక్షా 88 వేలకు పైగానే
- దసరా నుంచి ఇందిరమ్మ కమిటీలు
- పక్కా గృహాలపై పెంచుకున్న ఆశలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
రెక్కలు తప్ప ఆస్తులు లేని వారికోసం పాలకుల నుండివ ఎటువంటి బరోసా లేకుండా పోయింది. గత పాలకులు అర్హులయిన ప్రతి పేదోడికి రెండు పడకల గదులను నిర్మించి ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఇవ్వకపోగా ... నిర్మించిన వాటిలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వ్యక్తం అయ్యియి. గ్రామాలలో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు తప్ప కొత్తగా అతర్వాత ఏ ఒక్కరికీ ఇవ్వలేదు. ఉమ్మడి జిల్లాలో సమగ్ర సర్వే ప్రకారం ఐదు లక్షల మందికి సొంతిళ్లు లేవు. అధికారులు చేప్పిన లెక్కల ప్రకారం మహబూబ్‌నగర్‌లో39,483 మందికి సొంతిళ్లు లేవు. నాగర్‌కర్నూల్‌లో 59,435 మందికి, వనపర్తిలో 27,176 మందికి, గద్వాలలో 29,136 మందికి ,నారాయణపేటలో 32,393, మందికి సొంతిళ్లు లేవు. ఇవిగాక మొన్న కురిసిన





భారీ వర్షాలకు శిథిలమైన ఇండ్లు మహబూబ్‌నగర్‌లో 8275 కూలిపోయాయి. నాగర్‌కర్నూల్‌లో 12,967,వనపర్తిలో6,232 గద్వాలలో 9519 నారాయణపేటలో 6509 ఇండ్లు పాక్షికంగా కూలిపోయి నిర్వాసితులు అయ్యారు. ఇళ్లు లేక కిరాయి ఇళ్లలో నివసించే వారి సంఖ్య ఇలా ఉంది. మహబూబ్‌నగర్‌లో 20,305 కుటుంబాలు, నాగర్‌కర్నూల్‌లో 10950, వనపర్తి 10078, గద్వాల 9311 కుటుంభాలు అద్దె ఇంట్లో నివసిస్తున్నారు.

తాటాకు గుడిసెలోనే మా జీవనం సాగుతుంది.

ఆకులు అలములు తిని బతికే మాకు కూడు కూడా లేదు. పొద్దస్తమానం అడవి ఫలాలు తిని పొట్టనింపుకుంటున్న మాకు ఉండడానికి ఇళ్లు కూడా లేదు. గతంలో మాకు పనులు ఇచ్చే వారు ఇప్పుడా పని కూడా కల్పించడం లేదు. మాకు పని గూడు కల్పించాలి.

లింగం, చెంచు, అప్పాపూర్, లింగాల మండలం , నాగర్‌కర్నూల్

లక్షల్లో ఇండ్లు లేని వారు ఉంటే ప్రభుత్వం మాత్రం పొంతన లేకుండా ఇండ్లను నిర్మిస్తామని చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాకు 10,500, నాగర్‌కర్నూల్‌కు 14వేలు, వనపర్తికి 3500, గద్వాలకు 7వేలు, నారాయణపేటకు 10వేల 500 ఇండ్లు మంజూరు చేసి నిర్మిస్తామని చెబుతున్నారు.ఐదు లక్షల మందికి ఆవాసాలు లేవని లెక్కలు చెబుతుంటే 41 వేల మందికి మాత్రమే సొంతింటి నిర్మాణం చేసి ఇస్తామని చెప్పడం దారుణమని పలు పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల ఇండ్లను నిర్మిస్తామని చెబుతున్నారు..వచ్చే దసరా నాటికి ఇందిరమ్మ కమీటీలను పూర్తి చేసి లబ్దిదారులను ఎంపిక చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. దీంతో సొంతిళ్లు లేని నిరుపేదల ఆశలు చిగురిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో సొంతిళ్లు లేని వారు లక్షల్లో ఉంటే తెలంగాణ ప్రభుత్వం వేలల్లో ఉన్నారని లెక్కలు చెబుతుతోంది. ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో పెంకిల్లు, బండలతో ఏర్పాటు చేసుకున్న ఇండ్లు మనకు కనిపిస్తాయి. ప్రతి మూడు ఇళ్లలో ఒకటి బండలతో నిర్మించుకున్నారు. వర్షం వస్తే.. చాలు జల్లెడ తూట్ల మాదిరిగా కురుస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు వస్తే. కొంత ఊరట కలుగుతోంది. నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల ప్రాంతంలో 10 వేలకు పైగానే చెంచులు, 50 వేలకు పైగా గిరిజనులు లక్షకు పైగానే గిరిజనేతరులు ఉన్నారు. వీరికి సొంత ఇళ్లులేవు. అడవిలో ఉండే గడ్డితో వేసుకున్న గుడిసెలోనే జీవిస్తున్నారు. వర్షం వచ్చినా చలికాలం అయినా నివాసాలు లేక వీరు పడే బాదలు వర్ణనాతీతం. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ గృహాలను అర్హులయిన ప్రతి పేదోడికి రావాలని కోరుతున్నారు.

ఇందిరమ్మ కమిటీలు వేసి నిర్మాణాలు చేస్తాం

జిల్లాలో నిజమైన లబ్దిదారుల ఎంపిక కోసం ఇందిరమ్మ కమిటీలను వేస్తాం. అందులో ఆర్డీఓ, కలెక్టర్, ఎంపిడీఓ సర్పంచులు ఉండి ఎంపిక చేస్తారు. రూరల్‌లో5 లక్షల నాలుగు వేలు, అర్బన్‌లో 5లక్షల 30 వేలతో ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇస్తోంది. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతంది. దసరా నుంచి ఎంపిక చేసి సత్వరం ఇండ్ల నిర్మాణం చేయాలని ప్రభుత్వ చెబుతోంది.

విజయకుమార్, ఇఇ, పంచాయితీరాజ్,

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కారిస్తాం

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- మిడ్జిల్ సమయపాలన పాటించని అధికారులు

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్
స్వయం సహాయక మహిళా సంఘాలు ఆదాయం వచ్చే యూనిట్లపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో వివిధ అంశాలపై ఆమె సమీక్షించారు. మంత్రులు ,పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు ,ఎమ్మెల్యేలు సమస్యల పరిష్కారం పైఅయా శాఖల అధికారులకు పంపించిన లేఖలు,ప్రతి పాదనలపై తక్షణ చర్యలు చేపట్టి తీసుకున్న చర్యలను సంబంధిత ప్రజా ప్రతినిధులకు తెలియజేయడమే కాకుండా , జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు..ప్రజావాణికి 54 ఫిర్యాదులు వచ్చినట్లు వెల్లడించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావు, డిఆర్ఓ కే వి వి రవికుమార్, జెడ్పి సీఈవో వెంకటరెడ్డి, ఇతర జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

మిడ్జిల్ :మండల స్థాయిలోనే ప్రజావాణి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మండల అధికారులకు ఆదేశాలు జారీచేసిన ప్రజావాణికి మండల శాఖ అధికారులు సమయపాలన పాటించడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి నిర్వహించాలని జిల్లా అధికారులు ఆదేశాలున్న 11 గంటలకు అధికారులు రావడం విమర్శలకు దారి తీసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన మండల శాఖ అధికారులు సమయానికి రావడం లేదా





మండల ప్రజలు విమర్శిస్తున్నారు. వాడియాల గ్రామంలో 40 సంవత్సరాల క్రితం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, నిరుపేద ప్రజలకు రెండు ఎకరాల చొప్పున భూమి పంపిణీ చేశారు. జీరో నెంబర్ ఉండడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కేసీఆర్ ప్రభుత్వం ధరణి తీసుకురావడంతో పాసుబుక్కులు రాక ఇబ్బందులకు రైతులు ఫిర్యాదు చేశారు. ఆరు భూమి కోసం దరఖాస్తు లాగా, ఒక పింఛన్, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి ఇల్లు కట్టుకుంటున్నారని బోయిన్పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేశారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తారని తహసీల్దార్ రాజు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, విద్యుత్ అధికారి జ్ఞాన సుందర్, ఎంపీ ఓ జగదీష్, ఎంఈఓ సుధాకర్, మండల శాఖ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాలానగర్ : మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు ఉదయం 11 గంటలకు జరిగిన ఈ కార్యక్రమం అన్ని శాఖల అధికారులు హాజరైనప్పటికీ ఫిర్యాదులు మాత్రం రెండు వచ్చినట్లు మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశానికి కొంతమంది అధికారులు గైరాజరయ్యారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఇంచార్జి ఎంపీడీవో విజయ కుమారి.తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి శంకర్‌నాయక్, మహిళా సమాఖ్య ఏపిఎం నాగరాజు. విద్యుత్ ఏఈ చంద్రశేఖర్. పశు వైద్యాధికారి రఘురాం. వ్యవసాయ శాఖ అధికారి సుజాత. వైద్యాధికారి సుస్మిత, ఏపీవో రాజశేఖరరెడ్డి గ్రామాలకు చెందిన కార్యదర్శిలు పాల్గొన్నారు.

నవాబ్‌పేట : మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాల మేరకు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటలకు ముగిసింది.ఈ ప్రజావాణి కార్యక్రమానికి కార్యక్ర మంలో తహశీల్దార్ శ్రీనివాసులు,ఎంపీఓ బద్రు నాయక్ ఎస్సై విక్రమ్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి, ఏపీఎం జీవరత్నం ఏపీఓజ్యోతి ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.



దళితుల ఇనాం భూమికి ఎసరు

- పలుమార్లు అధికారులకు పిర్యాదు చేసిన చర్యలు శూన్యం
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితురాలు వాడ్యాల చంద్రమ్మ



మిడ్జిల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గీతాంజలి అధ్యక్షతన ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. దళితులకు ఇచ్చిన ఇనాం భూమిని సైతం ఆక్రమంగా ఆక్రమించుకున్నారని మండల పరిధిలోని రాణి పేట గ్రామానికి చెందిన వాడ్యాల చంద్రమ్మ సోమవారం ప్రజావాణిలో మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వాడ్యాల చంద్రమ్మ మీడియాతో మాట్లాడుతూ తమ పూర్వీకులు భూస్వాముల వద్ద ఏండ్ల తరబడిగా చేసిన వెట్టి చాకిరికి ప్రతిఫలంగా చిల్వేర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 720లో తమ తండ్రి తొంటరామయ్య కు 33 గుంటల ఇనాం భూమి సంక్రమించిందని అట్టి భూమికి ఆర్డీవో కార్యాలయం అధికారులు ఓఆర్‌సి ఇవ్వటం జరిగిందన్నారు.భూమిని వల్లభరావు పల్లి గ్రామానికి చెందిన బిసి కులస్తులు కొంత మంది దౌర్జన్యంగా తమ తమ పై దాడి చేసి 33 గుంటల భూమిని కబ్జా చేసి వారి ఆధీనంలో ఉంచుకున్నారని పలుమార్లు అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ తమకు న్యాయం జరగలేదని బాధితురాలు మీడియాతోవాపోయారు.

చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభచాటాలి

- టీజీఎంఎఫ్ సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్

నవతెలంగాణ - మహబూబ్ నగర్
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చాటాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రం భగీరథకాలనీలో మైనార్టీ బాలికల గురుకుల 1, 2, 3 పాఠశాలల సముదాయంలో కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో రాణిలక్ష్మిబాయి ఆత్మరక్షణ ప్రశిక్షణ పథకం కింద బాలికలకు ఏర్పాటు చేసిన కరాటే శిక్షణను సోమవారం టీజీఎంఎఫ్ సీ చైర్మన్ కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ



సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ కరాటే శిక్షణతో బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం టిమిరిస్ గురు కులాలను మరింత అభివృద్ధిలోకి తీసు కొస్తుందన్నారు. బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కరాటే మాస్టర్ జహంగీర్ పాష ఖాద్రీ కొన్నేళ్ల నుంచి కరాటే శిక్షణ ఇస్తుండడం అభినందనీయమని అన్నారు. మున్సి పల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్వీయరక్షణ కోసం బాలికలు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కోరారు. కరాటే శిక్షణను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్ఎల్‌సీ ఖాజా బావుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలపాటు కరాటే శిక్షణ ఏర్పాటు చేసిందన్నారు. కింగ్ షో తో కాన్ కరాటే డూ ఇండియా మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యం లో కరాటే శిక్షణ అందజేస్తారని తెలిపారు. మంచి ఆరోగ్యకరమైన ఫిట్నెస్ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో గురుకుల బాలికల పాఠశాలల ప్రిన్సిపాళ్లు కె. లక్ష్మి, శ్రీదేవి, కె.సురేఖ, కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, ప్యాటన్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు అజ్మత్‌అలీ, అవేజ్ అహ్మద్, అక్బర్, షాఫైనల్, జాకీర్, సీనియర్ కరాటే మాస్టర్ తాజుద్దీన్, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు అర్ష్ జమీల్ , నేహా ఫాతిమా,బేగం పాల్గొన్నారు.

పాలమూరు జిల్లా కవులకు నిలయం

- ఆచార్య మసన చెన్నప్ప
- పాలమూరులో చిలుకూరు బాలాజీ శతకం ఆవిష్కరణ



నవతెలంగాణ- మహబూబ్‌నగర్
పాలమూరు జిల్లా కవులకు నిలయమని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప అన్నారు. తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ ఆధ్వర్యంలో ప్రముఖకవి డాక్టర్ గొట్టుముక్కుల నరసింహశర్మ రచించిన 'చిలుకూరు బాలాజీ శతకం' ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్, గైడ్స్ భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ కవి డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య మసన చెన్నప్ప మాట్లాడుతూ చిలుకూర బాలాజీపై భక్తితో ఈ శతకాన్ని రచించడం సంతోషంగా ఉందన్నారు.చిలుకూరు బాలాజీ శతకాన్ని ఆవిష్కరణలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కాకునూరి సూర్యనారాయణ మూర్తి గ్రంథాన్ని సమీక్షించారు.ఈ శతకంలో ఉండే వంద పద్యాల్లో చిలుకూరి క్షేత్ర చరిత్ర, అనేక ఆధ్యాత్మిక గ్రంథా ల సారాంశలు ఇందులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి జి. శాంతారెడ్డి, అవధాని చుక్కాయపల్లి శ్రీదేవి, కవులు డాక్టర్ వెల్దండ సత్యనారాయణ మూర్తి, డాక్టర్ నలవోలు నరసింహారెడ్డి, కె.లక్ష్మణ్‌గౌడ్,జగపతిరావు,చంద్రమోహన్‌శర్మ, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఒకరూ లోతైన రాజకీయ పరిజ్ఞానం కల్గి ఉండాలి

- నవతెలంగాణ శాఖ మహాసభలో

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
పత్రికా రంగంతో పనిచేసే వారైనా లోతైనా రాజకీయ పరిజ్ఞానం కల్గి ఉండాలని, దేశంలో మతం, సంస్కృతి పేరుతో జరుగుతన్న విధ్వంసంను ఎప్పటికప్పుడు పసిగట్టి ఉద్యమించాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఏ. రాములు అన్నారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో నవ తెలంగాణ 2వ శాఖ మహాసభలు ప్రవీణ్‌కుమార్ అధ్యక్షత జరిగాయి. ముందుగా సీపీఐ(ఎం) జాతీయ ప్రధానకార్యదర్శి సీతారం ఏచూరికి, లక్ష్మిదేవమ్మకు సభలో సంతాపం ప్రకటించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏచూరి మరణం వామపక్షాలకే కాదు మేధావులకు, ప్రజా స్వామిక వాదులకు తీరని లోటని ఆయన కొనియాడారు. మనం నిర్దేశించుకున్న అత్యున్నతమైన సోషలిజం కమ్యూనిజం సాధించాలంటే ముందు ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోవాల్సిన అవసరం ఉందనే వారన్నారు. గవర్నర్ విధానం వల్ల రాష్ట్రాల హక్కులను కాలరాసే కుట్ర బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన నవతెలంగాణ శాఖ కార్యదర్శి గా ఎం.కార్తీక్‌ను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కిల్లె గోపాల్ ,సీపీఐ(ఎం) నాయకులు ఏ. పరిపూర్ణం,బీ.భాస్కర్,దీలిప్ పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ లో పెద్ద సవారన్నకు ఫస్ట్ ర్యాంక్

నవతెలంగాణ -మల్దకల్



మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన పోలీస్ తిమ్మప్ప కుమారుడు పెద్ద సవారన్న ఇటీవల నిర్వహించిన డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ లో ఫస్ట్ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగం కైవసం చేసు కున్నారు. పెద్ద సవా రన్నకు ప్రభుత్వ ఉద్యోగం రావడం పట్ల తల్లిదండ్రులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

సీపీఐ(ఎం) దుప్పల్లి గ్రామ కార్యదర్శిగా ప్రసాద్



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో సోమవారం సీపీఎం శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా పార్టీ మండల కార్యదర్శి వెంకట్రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా దుప్పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా చీర్ల ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండల కార్యదర్శి వెంకట్‌రాములు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక పోతే ప్రజలను సమీకరించి ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గ్రామ కార్యదర్శిగా ఎన్నికైన ప్రసాద్ మాట్లాడుతూ దుప్పల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలను చైతన్య పరిచి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

కల్వరాల నరసింహకు మంత్రి జూపల్లి అభినందనలు



నవతెలంగాణ-వీపనగండ్ల

జాతీయస్థాయిలో సోమశిల గ్రామానికి అవార్డు ఎంపిక కావడంతో ఇటీవల ఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అభినందించారు. సోమవారం కల్వరాల నర్సింహ మంత్రి జూపల్లిని హైదరాబాద్‌లో కలిసి అవార్డు బహూకరించాడు. ఈ సందర్భంగా మంత్రి నరసింహను అభినందించి, మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

ప్రజావాణికి 12 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 12 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావులగిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు చేయకుండా నేరుగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఎస్పీ ఫిర్యాదు దారుల సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత స్టేషన్ల ఎస్సైలు, సీఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించి చట్టబద్ధంగా వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెండు భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు, మూడు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు, ఏడు భూత గదాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఎస్పీ తెలిపారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు
- మర్రికుంట నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

నవతెలంగాణ-వనపర్తి

కాంట్రాక్ట్ వర్కర్స్, అవుట్ సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కార్మిక చట్టాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా మర్రికుంట పాల కేంద్రం నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లా డుతూ



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరికీ, నాన్‌పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వనపర్తి జిల్లాలో ప్రభుత్వ ఆసు పత్రి ఎంసిహెచ్, జీ.జీ.హెచ్, మెడికల్ కాలేజీ, కలెక్టర్ ఆఫీసు, జిల్లా కోర్టులు, వివిధ శాఖల్లో 500 మంది కార్మి కులకు పైగా పనిచేస్తున్నారన్నారు. వీరికి కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నార న్నారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ గ్రాడ్యూటీ అమలు చేయాలన్నారు. అపాయింట్మెంట్ లెటర్స్, గుర్తింపు, కార్డులు, పే స్లిప్పులు ఇవ్వాలన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలన్నారు. మహిళా కార్మికులకు రెస్ట్ రూములు, లైంగిక వేధింపులు అరికట్టాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఆటంకంగా ఉన్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులకు కేటగిరీలుగా వేతనం అమలు చేయాలని, రైస్ మిల్లు



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా లేబర్ ఆఫీసులో (డీఎల్ఓ) కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్ రమేష్, జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మద్దిలేటి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటేశు, రమేషు, మున్సిపల్ యూనియన్ నాయకులు గద్దం కురుమయ్య, శాంతమ్మ లాలు, ప్రభాకర్, వెంకటయ్య, రాములు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి పుష్ప, హనీఫ్, శ్రీను, దాసు, వెంకటేష్, రైస్ మిల్లు హమాలీ యూనియన్ నాయకులు ఆంజనేయులు, రాజు, బాలకృష్ణ, యాది, రామకృష్ణ, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

ఖానాపురంలో స్మృతి వనం ఏర్పాటు



స్మృతివనంలో మొక్క నాటుతున్న మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన ఆర్డీవో చంద్రకళ మాతృమూర్తి శకుంతలమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె జ్ఞాపకార్థం గ్రామంలో ఏర్పాటు చేసిన స్మృతివనంలో సోమవారం ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖులు వివిధ రకాల పండ్లు, పూల చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, మాజీ ఉపసర్పంచ్ భగవంతు, కౌన్సిలర్ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీ, శ్రీకాంత్, వెంకటన్న, రఫిక్, నాగేష్, నాగేందర్ గౌడ్, బాలరాజు, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ఎంఈఓ నరసింహా



తరగతి గదిని పరిశీలిస్తున్న ఎంఈఓ నరసింహా

నవతెలంగాణ-వీపనగండ్ల

వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈఓ నరసింహా ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం ఆయన మండల పరిధిలోని బొల్లారం ప్రాథమిక పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఏఎస్ టెస్ట్ 2 పరీక్షను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యా బోధన చేయాలన్నారు. నవంబర్లో జరిగే ఎన్ఏఎస్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం రఘు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాసులు, హెచ్‌ఎం నిరంజన్, సీఆర్పీ నాగరాజు తదితరులు ఉన్నారు.

ఈనెల 1 నుంచి ధ్రువపత్రాల పరిశీల

నవతెలంగాణ- వనపర్తి రూరల్

డీఎస్సీ 2024 నందులో 1.3 ప్రకారంగా సెలెక్టయై ఎస్ఎంఎస్ లేదా మెయిల్ అందిన అభ్యర్థులకు ఈనెల 1 నుండి 5 తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు రెండు జిరాక్స్ కాపీలను అటెస్టేషన్ చేయించుకుని హాజరు కావాలని పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న మాజీ సర్పంచ్ శాంతమ్మ

నవతెలంగాణ-పాన్‌గల్

గ్రామ పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల బిల్లులను వెంటనే చెల్లించాలంటూ సోమవారం పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండా మాజీ సర్పంచ్ శాంతమ్మ ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గ్రామ పంచాయతీకి రావాల్సిన పెండింగ్ బిల్లులు రూ.32 లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాలలో చేసిన పనికి రూ.2.5లక్షల బిల్లులు రావాలన్నారు. వాటికి సంబంధించిన రికార్డులతో సహా చేసిన పనికి బిల్లులు, గ్రామసభ ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై తీర్మానం చేసిన వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జూన్‌లోగా పనులు పూర్తి చేయాలని అధికారుల ఆదేశం మేరకు పనులు పూర్తి చేశామని, నాలుగు నెలలు గడుస్తున్న బిల్లులు చెల్లించలేదన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. అందుకు స్పందించిన అదనపు కలెక్టర్ తక్షణమే బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఎమ్మెల్సీ, ప్రజాకవి గోరటి వెంకన్న
- యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య



సన్మాన సభలో మాట్లాడుతున్న గోరటి వెంకన్న, జంగయ్య

నవతెలంగాణ-పాన్‌గల్

సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్సీ, ప్రజాకవి గోరటి వెంకన్న, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. పాన్గల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం కిరణ్ అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్ పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ నరేందర్ 35 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను శాస్త్రీయ పద్ధతులు విద్యానిందించి ఉన్నత స్థాయికి చేర్చారన్నారు. విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో చేరి విద్యా ర్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూనే సమాజ శ్రేయస్సు కోసం పని చేసిన వ్యక్తి నరేంద్ర అని కొనియాడారు. 1990లో అక్షరస్యతా ఉద్య మంలో జిల్లా కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ చక్కటి పాటలతో అక్షరస్యతా ఉద్యమాన్ని ముందుకు నడిపి అవార్డులందుకున్నారని గుర్తు చేశారు. ఆలాగే ప్రజా నాట్య మండలి ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా పనిచేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆటపాట ద్వారా ప్రజలను చైతన్య పరిచారన్నారు. 35సంవత్సరాల కాలంలో ఆయన ఎన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందారన్నారు. నరేందర్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్, సీపీఎం జిల్లా కార్య వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు బాల్యానాయక్, ఉపాధ్యాయులు తదితరులు నరేందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు రాందాస్, మండల విద్యాధికారి శ్రీనివాసులు, వివిధ ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయుడు నరేందర్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల ధర్నా

నవతెలంగాణ- పెబ్బేరు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రైతుబంధు, రూ.2 లక్షల రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వైస్‌చైర్మన్ కర్రెస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతు బంధు పెంచుతామని, రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ నేడు అమలు చేయకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధు పథకంతో వేలాదిమైంది రైతు కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. అమలుకానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని నమ్మబలికి నేడు రైతులను నట్టేట ముంచారని ఇటువంటి మోసపు ప్రభుత్వానికి ప్రజలే సరైన బుద్ధి చెప్తారన్నారు. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి నయాబ్‌తాసిల్దార్ లక్ష్మీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎల్లారెడ్డి, నాయకులు పెద్దింటి వెంకటేష్, వేణు, శాంతన్న, పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

హోటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త కోట రోడ్డులో ఏర్పాటు చేసిన సిటీ హోటల్‌ను మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా జీవనోపాధి పొందాలన్నారు. స్వశక్తితో ఎదగాలని ఖయ్యూం మహమ్మద్ హమీద్లను ఆదర్శంగా తీసుకొని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా జీవనోపాధి పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యాక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్ విభూతి నారాయణ, చీరల సత్యం సాగర్, జంపన్న, లెక్క రాములు, చంద్రకర్ల ఎల్ఐసి కృష్ణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు సోషల్ కన్వీనర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు.



హోటల్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

ప్రతి వాహనానికి పత్రాలు ఉండాలి : డీఎస్పీ



కార్డన్ సెర్చ్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ- పెబ్బేరు

ప్రతి వాహనదారుడు వాహనాల పత్రాలు కలిగి ఉండాలని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం రాత్రి పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్ల గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వాహనాల ధ్రువ పత్రాలు లేకుంటే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. 50 వాహనాలను తనిఖీ చేసి నాలుగు వెహికల్స్‌కు ఎలాంటి డాక్యుమెంట్స్ లేనందున పెబ్బేరు పీఎస్ తరలించినట్లు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐశివకుమార్ కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్సైలు హరి ప్రసాద్‌రెడ, మంజు నాథ్‌రెడ్డి, నరేందర్, రామకృష్ణ, 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కరుణమ్మ మృతిపై సీపీఎం జిల్లా కమిటీ సంతాపం

నవతెలంగాణ- వనపర్తి

సీపీఎం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ సభ్యులు, వడ్డేపల్లి మండల కార్యదర్శి ఏ.పరంజ్యోతి తల్లి ఏ.కరుణమ్మ మృతిపై సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ తరపున జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ సోమవారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు సన్మానం



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన నరేష్‌కుమార్‌ని సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అలాగే 11 సంవత్సరాలు పాఠశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించి బదిలీపై వెళ్తున్న పాతిమను సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేసారని, విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లలతో ఎలా ఉండాలనేదానిపై అవగాహన కల్పించే వారన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు యుగంధర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, దాసరి రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-వీపనగండ్ల

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామ శివారులో చోటు చేసుకున్నది. ఎస్సై రాణి వివరాల ప్రకారం సంగినేనిపల్లి గ్రామానికి చెందిన రైతు మొక్కజొన్న పంటను అడవి పందుల భారీనుండి కాపాడుకోవడానికి పొలం చుట్టూ విద్యుత్ తీగ ఏర్పాటు చేశాడు. వల్లభాపురం తండాకు చెందిన కాట్రావత్ నారాయణ (58) సోమవారం తెల్లవారు జామున పని నిమిత్తం నడుచుకుంటూ సంగినేనిపల్లి గ్రామానికి వెళ్తుండగా పంట రక్షణ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలాన్ని వనపర్తి సీఐ నాగభూషణం పరిశీలించారు. పంట పొలానికి అక్రమంగా విద్యుత్ తగిలించి వ్యక్తి మృతికి కారణమైన రైతు పరమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య మంగ్లీ ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటు

- మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఖాజామైనొద్దీన్



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మదనాపురం

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు తోడ్పాటునందిస్తుందని పార్టీ మైనార్టీసెల్ జిల్లా కార్యదర్శి ఖాజా మైనొద్దీన్ అన్నారు. మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సూచన మేరకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ మంజూరు పత్రాలను సోమవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, నాయకులు అక్కల మహదేవన్ గౌడ్, చింతకుంట శేఖర్, చెట్ల సాయిలు, రాజవర్ధన్ రెడ్డి, డీలర్ లక్ష్మయ్య, ఖాజాబాయి, చెన్నప్ప, ఖాజా, రామ్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ- వీపనగండ్ల



వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నీట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించి మెడికల్ సీట్లు పొందా రు. అందులో ప్రభుత్వ ఉపాధ్యా యుడు జొల్లు నారాయణ శ్యామల కుమారుడు అఖిల్ గాంధీ మెడికల్ కళాశాలలో, మేడిపల్లి నాగేశ్వర్‌రెడ్డి లావణ్య కూతురు యామినిరెడ్డి కరీంనగర్‌లోని ప్రతిభ మెడికల్ కళాశాలల, ముదిగొండ గోపి మాధవిల కూతురు అఖిల సంగారెడ్డి జిల్లాలోని ఎమ్మెన్నార్ వైద్య కళాశాలలో సీట్లు సాధించారు. ఓకే గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
మంగళవారం | అక్టోబర్ 01. 2024 | www.navatelangana.com



హామీల అమలులో ప్రభుత్వం విఫలం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు సోమవారం శాఖ మహాసభ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ నామ మాత్రంగానే అమలవుతున్నదని, అనేక షరతులతో అనేక మంది రైతులను రుణమాఫీకి దూరం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అశోక్ శాఖ కార్యదర్శి నవీన్, శివకుమార్, రాజు, శివరాం, శివప్రసాద్ పాల్గొన్నారు

ముగిసిన ఐద్వా జిల్లా మహాసభలు

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన ఐద్వ జిల్లా మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా రాబోయే మూడు సంవత్సరాల కాలంలో చేయవలసిన పోరాటాలు చేయ వలసిన ఉద్యమాల అంశాలపై చర్చించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లానూతన కమిటీ అధ్యక్షురాలుగా నిర్మల జిల్లా ప్రధాన కార్యదర్శిగా కందికొండ గీత, ఉపాధ్యక్షురాలుగా లక్ష్మీ ,శివలీల పద్మ సహాయ కార్యదర్శులుగా సంధ్య అలివేలమ్మ,కోఆప్షన్ సభ్యులుగా ఈశ్వరమ్మ నాగలక్ష్మి, గున్నమ్మ పార్వతమ్మ, అరుణ ,చెన్నమ్మ ,సైదమ్మ ,శివమ్మ ఉన్నారు.

వయోవృద్ధుల ప్రతి ఒక్కరూ గౌరవంగా మాట్లాడాలి



అచ్చంపేట: వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా గౌరవంగా మాట్లాడాలని అంగన్వాడి సూపర్వైజర్ అమృత అన్నారు. సోమవారం అంత ర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని10. అంగన్వాడి సెంటర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన వయోవృద్ధుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అమృత మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా స్నేహపూరితంగా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంధ్య, సుగుణ, లలిత, భారతి, చంద్రకళ మరియు వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో తెగుళ్ల పరిశీలన

నవతెలంగాణ- బల్మూరు

మండలంలో సాగులో ఉన్న పంటలను సోమవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. వ్యవసాయ అధికారి నరేష్ పంటల పరిశీలన వివరాలను తెలిపారు. మండల వ్యాప్తంగా రైతులు మొక్కజొన్న పంటను 5320 ఎకరాలలో సాగు చేసినట్లు గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం కొందరు రైతులు కోతలలో నిమగ్నమయ్యారని మరికొందరు రైతులు ఆలస్యంగా సాగు చేసిన వారి పంటలు ప్రస్తుతం కండె, కంకి దశలలో ఉన్నాయని అలాంటివారు కొన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సమయంలో కత్తెర పురుగు కనబడుతుందని వీరు మాత్రం జాగ్రత్తలు పాటించాలన్నారు.

హెచ్‌పిజాఫర్ పెట్రోల్ బంక్ ను సీజ్ చేయాలి

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న హెచ్ పి పెట్రోల్ అయిన జాఫర్ పెట్రోల్ బంక్ దగ్గరకు బిఎంపి నాయకులు వెళ్ళి పెట్రోల్ పోసుకొని కారుకు గాలి అడుగగా అక్కడున్న సిబ్బంది గాలి మిషన్ పనిచేయడం లేదని చెప్పడంతో బీఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ సందర్శిస్తూ బంక్ లోని ఉండాల్సిన కనీస మౌళిక సదుపాయాలు ఉన్నాయా అని బంక్ మేనేజర్ ను అడిగి తెలుసుకుని ఈ సందర్భంగా గడ్డం విజయ్ మాట్లాడుతూ మౌళిక సదుపాయాలై గాలీ ఎలక్ట్రానిక్ మిషన్ ఉంది కాని అదిపనిచేయడంలేదని,ఆఫీస్ బోర్డుపై డీలర్ యొక్క పేరు లేకుండా నెంబర్ మాత్రమే కాని నెంబర్ కు ఫోన్ చేస్తే ఎలాంటి స్పందన లేదన్నారు.ఎంక్వైరీ చేయాల్సిన చమురు సపరా అధికారుల పర్యవేక్షణ ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.ఇలాంటి పరిస్థితి జిల్లాలోని చాలా పెట్రోల్ బంక్ లలో జరుగుతుంధని వెంటనే సివిల్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకొని నిబంధనలు పాటించకుండా బంక్ లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఎంపి అసెంబ్లీ ఇంఛార్జి నరిగె నరెందర్, బిఎంఎం జిల్లా కన్వీనర్ కల్మూరి శేఖర్ లు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న పై పీసీసీకి ఫిర్యాదు చేస్తాం అని చెప్పడం స్థాయిలేని నేతలకు తగదు.

నవ తెలంగాణ కందనూలు

తీన్మార్ మల్లన్న పై పీసీసీకి ఫిర్యాదు చేస్తాం అని చెప్పడం స్థాయిలేని నేతలకు తగదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్యాయాదవ్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్యాయాదవ్ హాజరై మాట్లాడుతూ మొన్న కల్వకుర్తిలో నిర్వహించినటువంటి బీసీ మహాసభ కార్యక్రమానికి హాజరై వారి జాతి ప్రయోజనాల కోసం 42శాతం రిజర్వేషన్ల కోసం సంఘటితం చేయడం కోసం తనదైన శైలిలో ప్రసంగించారు ఈ ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని గాని చులకన భావంతో మాట్లాడలేదు. కల్వకుర్తి చెందిన కాంగ్రెస్ నాయకులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి తీన్మార్ మల్లన్న పైన పీసీసీకి ఫిర్యాదు చేస్తా మనడం సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికి తీన్మార్ మల్లన్న ముఖ్య పాత్ర పోషించారు కెసిఆర్ అవినీతి పాలనను గద్దె దించేందుకు తన శాయశక్తుల కృషి చేసి కాంగ్రెస్ గెలుపు కోసం పాటు పడ్డటువంటి వ్యక్తి పైన ఫిర్యాదు చేస్తాం అనడం విడ్డూరంగా ఉందన్నారు.. కార్యక్రమంలోజిల్లా కేంద్రంలోని స్థానిక నాయకులు కాళ్ల నిరంజన్ మల్లేష్ గౌడ్ నేష లక్ష్మయ్య అరవింద చారి మధు తదితరులు పాల్గొన్నారు

రోగులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ

నవ తెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్

ఎన్‌పిఆర్‌డి ఇండియా(వికలాంగుల హక్కుల జాతీయ వేదిక) ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం క్యాంప్ కు వచ్చినావారికి 50 మందికి పులిహోర ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఓ శివకుమార్, జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్యక్షులు దేవేందర్ ,వికలాంగుల సీనియర్ నాయకులు ,మల్లేష్,విజయ్,సైదులు పాల్గొన్నారు

తపస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం బదిలీపై వెళ్లిన మండల అధ్యక్షుడు వేణుగోపాల్ స్థానంలో నూతన అధ్యక్షుడిగా పాలమూరు నిరంజన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు చంద్రమోహన్ సుధీర్ సుధాకర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జంపుల రఘు కోశాధికారి లక్ష్మీనారాయణ నాయకులు వెంకటేశ్వర్లు రవితేజ, మహిళా కార్యదర్శి శ్రీవాణి లలిత ప్రియ, వరలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు వున్నారు.

మధ్యాహ్న భోజనం బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ బిజినేపల్లి

సమాన పనికి సమాన వేతనం,ఇవ్వాలని ఏఐటియుసి,జిల్లా సహాయ కార్యదర్శి, చిన్నపాగా, శ్రీనివాసులు తెలిపారు.మండలం, లింగసానిపల్లి గ్రామంలో, ప్రాథమిక పాఠశాల, దగ్గర, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల తెలుసుకున్నారు. ఐదు నెలలుగా గుడ్ల, బిల్లులు, జీతాలు, రావడంలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం,ఇవ్వాలన్నారు.కోడిగుడ్లు, కూరగాయలు, ప్రభుత్వమే సరఫరా చేయాలని, కార్మికులకు నెలసరి జీతం, 26,000 జీతం, ఇవ్వాలని, గిన్నెలు సిలిండర్ ప్రభుత్వం ఇవ్వాలని, అలాగే భద్రత కార్డు, చనిపోయిన వారికి పది లక్షలు బీమా ఇవ్వాలన్నారు. చనిపోయిన వారికి, మట్టి ఖర్చులకు, 30 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. దసరాకు బోనస్ ఇవ్వాలని, ఏఐటియుసి,జిల్లా సహాయ, కార్యదర్శి,చిన్నపాగ శ్రీనివాసులు, డిమాండు, చేశారు,కార్యక్రమంలో, నాగమ్మ, వరమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ- కొల్లాపూర్



హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలో హమాలీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలురాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రెన్యువల్స్ రూపంలో లక్షల రూపాయలు చెల్లిస్తున్న సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. హమాలీ కార్మికులకు అడ్డాలు గాని, విశ్రాంతి భవనాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలలో భాగంగా ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కారం చేయకుంటే హమాలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, హమాలి నాయకులు బాలయ్య శ్రీనివాసులు, బాలకృష్ణ, వెంకటస్వామి, రాజేష్, చిరంజీవి రవి, గంగన్న, తదితర మాలి కార్మికులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు,
- కలెక్టర్ బాదావత్ సంతోష్.

నవతెలంగాణ కందనూలు



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కలెక్టర్ ,అదనపు కలెక్టర్,అధికారులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్ అలీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఏడు మంది ఎస్పీకి ఫిర్యాదులు చేశారు. తగు న్యాయం గురించి -03, భూమి పంచాయతీలకు సంబంధించినవి -04. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులకు ఫిర్యాదుదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారికి సూచించారు.



ప్రైవేట్ ఆస్పత్రులు టెస్టుల పేరుతో దోపిడీని అరికట్టాలి : కేవీపీఎస్

నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలోని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు కెవిపిఎస్ ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ లోనూ జిల్లా కలెక్టర్ ఆస్పత్రులను తనిఖీ చేయాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న రాఘవేంద్ర హాస్పిటల్ ,సత్య సాయి హాస్పిటల్ , గాయత్రి హాస్పిటల్ ,శివ నర్సింగ్ హోమ్ తదితర ఆస్పత్రులను తనిఖీలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు వివిధ హాస్పిటల్ లో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల ఆసరా చేసుకుని ప్రైవేట్ హాస్పిటల్ ఇష్టం సారంగా ,సిండికేట్గా ఏర్పడి పేద ప్రజల ముక్కు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని దీనిపై ప్రైవేటు ఆస్పత్రులు తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ . డిఎంహెచ్వో ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీలు చేపట్టాలని జిల్లా అధికారులను కోరారు ప్రైవేట్ హాస్పిటల్ ఇష్టారాజ్యం.నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రుల నిర్వహణ మౌలిక వసతులు లేకుండానే వైద్య సేవలు అధిక ఫీజుల వసూళ్ల పట్టించుకోవడంలేదు..ఆసుపత్రి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడం లేదు. లిఈ కార్యక్రమంలో అనుమల సత్యనారాయణ బక్క కృష్ణ చింతరాజు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్తు సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోండి..!

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి



గ్రామాలు పట్టణాలు అనే తేడా లేకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గానికి చెందిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం విద్యుత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పనిచేయాలని సూచించారు. ఇటీవల విద్యుత్ సీఎండీని కలిసి నియోజకవర్గానికి అవసరమైన మౌలిక వసతుల గురించి వివరించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. సిఎండి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన వెనుకడుగు వేయకుండా వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ సమస్య తలెత్తితే సిబ్బంది తక్షణమే స్పందించి సమస్య సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఉమ్మడి జిల్లాలోని ఈ ప్రాంతంలో అత్యధిక వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో కల్వకుర్తి ఏ డి ఈ చంద్రశేఖర రావు, ఆమనగల్లు ఏడీఈ శ్రీనివాసులు, కల్వకుర్తి ఏ ఈ శ్రీనివాస్ నాయక్ వివిధ మండలాల ఏఈలు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులను భారం అనుకోవద్దు



నవతెలంగాణ - బల్మూరు

వృద్ధులను ఏ కుటుంబాల వారు కూడా తమకు భారం అనుకోవద్దని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ధమయంతి అన్నారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని వయోవృద్ధులను సమావేశానికి హాజరు పరిచి వృద్ధుల పట్ల పిల్లలు అంకితభావతో ఉండాలని చాటి చెబుతూ ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు వయోవృద్ధులుగా ఉన్నవారు గతంలో యువతగా తమ కుటుంబాల కోసం సమాజం కోసం దేశం కోసం ఎంతో పాటుపడిన వారు సైతం ఉంటారని అలాంటి వారిని గౌరవంగా మర్యాదపూర్వకంగా చూసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. వయోవృదులుగా కొన్ని కుటుంబాలలో వృద్ధులు ఎంతో ఆవేదనకు మనోవేదనకు గురవుతున్నారని అలాంటివారి కోసం ప్రభుత్వాలు చట్టాలను కూడా పొందుపరిచాయని వాటిని వృద్ధులు ఉపయోగించుకోవాలని సూచించారు. వృద్ధాప్యం వచ్చిందంటే అనాధ ఆశ్రమాలకు పరిమితం చేసే రోజులు వచ్చాయని అలాంటి పరిస్థితులను అధిగమించేందుకు వయోవృద్ధులు ఏమి చేయలేకపోతున్నారని, వయోవృద్ధుల కొడుకులు బిడ్డలు చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సమావేశంలో పలువులు అభిప్రాయం వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్న వయవృద్ధులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కొందరు బాగుందని కూడా తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ దమయంతి, సూపర్వైజర్ నిర్మల, పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ పార్వతి, అంగన్వాడి టీచర్లు జయప్రద, సునీత , నీలాబాయి, శ్రీదేవి, భాగ్యమ్మ గ్రామంలోని వయోవృద్ధులు మహిళలు పురుషులు పాల్గొన్నారు.

ఆర్ఐడి పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

- అమరగిరి ప్రాంతాలకు వెళ్లిన విద్యార్థులు
- పాతబడ్డ పాఠశాలను మరమ్మతులకోసం మంజూరు చేయాలి
- ఒక ఉపాధ్యాయుడు క్లాసులో పాఠాలు బోధన
- విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ నాయకులు

నవ తెలంగాణ- కొల్లాపూర్

ఆర్ఐడి పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. కొల్లాపూర్ పట్టణంలోని రాజా వీధి రోడ్డులోని ఆర్ఐడి పాఠశాలలో పదో తరగతి వరకు విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు పాటలు బోధించకుండా అమరగిరి ప్రాంతాలకు వెళ్లి ఎంజాయ్ చేస్తున్నారు ఉపాధ్యాయులు హాజరు రికార్డులు సంతకాలు పెట్టి మరికొందరు పెట్టకుండా స్కూలుకు సిఎల్ పెట్టకుండా ఉన్నది లేనట్టుగా లేనిది ఉన్నట్టుగా సంతకాలు చేస్తూ ఇతర ప్రాంతాలకు ఉపాధ్యాయులు జాలిగా గడిపేందుకు అలవాటు పడ్డారు. పాతబడ్డ పాఠశాలను మరమ్మతులు చేపట్టేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు నిధులు మంజూరు చేశారు మరమ్మతులు చేపడుతున్న కార్మికుల మధ్యలో కరెంటు వైర్లు పనిముట్లు గోడల షిఫ్టింగ్ పలు యంత్రాలతో పనులు చేపడుతున్న మధ్యలో విద్యార్థులు అటు ఇటు తిరుగుతూ ఉన్నారు పనుల మధ్యలో దుమ్ము ధూళి వాతావరణం లోనే విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు నాన్ టీచింగ్ ఉపాధ్యాయులు 11 మంది ఉన్నారు 6 గురు ఉపాధ్యాయులు ఐదు గురు నాన్ టీచింగ్ వారు పాఠశాలలో లేకపోవడంతో చెప్పేవారే లేక పాఠశాల అస్తవ్యస్తంగా మారింది ఒక ఉపాధ్యాయుడు క్లాసులో పాఠాలు బోధిస్తున్నాడు మిగతా వారంతా పాఠశాలలో కనిపించకపోవడం విద్యార్థులను పట్టించుకోకపోవడం పై ఉన్నతాధికారులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరుతున్నారు సమాచారం తెలుసుకున్న కొల్లాపూర్ ఆర్డీవో తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గోవింద్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ దుర్గ విచారణకు పంపారు తనకి నిర్వహించిన అధికారులు ఆర్డీవో దృష్టికి తీసుకు వెళ్తామని వారు తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలలను భోజనాన్ని విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు టీచర్లు లేని విషయంపై విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులకు వివరించారు విద్యార్థులను గాలికి వదిలేసి బయటి ప్రాంతాలకు వెళ్లి ఎంజాయ్ చేస్తున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శివకుమార్ ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు

'అనంతమైన విజయానికి అద్భుతమైన సూత్రాలు'

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ తూడుకుర్తి పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోటివేషన్ క్లాసులు ఏర్పాటు చేశామని ప్రముఖ సైకాలజిస్ట్ ఈ ప్రొఫెసర్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విశ్రాంత పర్యవేక్షణ అధికారి తోడి హనుమంత్ రెడ్డి సైకాలజిస్ట్ చేత విద్యార్థులకు క్లాస్ ఇప్పించారు.ఇందులో హనుమంత రెడ్డి మాట్లాడుతూ అనంతమైన విజయానికి అద్భుతమైన సూత్రాలు అనే అంశంపై వివరిస్తూ యోగా చేయడం సందర్భానుసారంగా చప్పట్లు కొట్టడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలని ప్రతి విషయంపై పాజిటివ్గా స్పందించాలని నాకు ఏ విషయ రాదని మనసులోకి రానీయ వద్దని సూచించారు. అబ్దుల్ కలాం లక్ష్యం గురించి వివరించారు. విద్యార్థులు కూడా అబ్దుల్ కలాం ని మోడల్ హీరోగా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని విద్యార్థులు మెడిటేషన్ ప్రస్తుతం చేస్తున్న పనిపై ఏకాగ్రతను ఉంచడమే మెడిటేషన్ అని సూచించారు. తల్లిదండ్రులను గురువులను గౌరవిం చాలని వ్యక్తిత్వ వికాసమును పెంపొంది ంచుకోవాలని ఆత్మస్థైర్యమును కూడగట్టు కోవాలని భారత రామాయణంలో ద్రౌపదీ శీతలను ధైర్యానికి ప్రతీకగా తీసుకోవాలని వివరించారు కార్యక్రమంలో సత్యనారాయణ ఏవీ నరసింహారెడ్డి కరుణాకర్ రెడ్డి కృష్ణమోహన్రాజు ప్రకాష్ బాబు ప్రసాద్ బాబు అంజయ్య రాధమ్మ గోపాలచారి సామా రమేష్ పద్మమ్మ రాధా పాల్గొన్నారు జిహెచ్ఎం పాఠశాల ఉపాధ్యాయులుగా హనుమంత రెడ్డి ని ఘనంగా శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి: వైస్ చైర్మన్

నవతెలంగాణ - తెలకపల్లి

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శాంతినికేతన్ గ్లోబల్ స్కూల్లో స్వేరోస్ మరియు విస్డం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధతో చదివి,మంచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యతోనే పేదరికం తొలగించవచ్చని సూచించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ శాంతినికేతన్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ సురేందర్,ప్రిన్సిపల్ దీప సెబాస్టియన్,ఉపాధ్యాయులు పరశురాములు, రమేష్, తిరుపతయ్య,వెంకటేష్, స్వేరో నాయకుల సంపత్ కుమార్,మబ్బు రాము, పాల్గొన్నారు.

పోషకాహారం పై అవగాహన

బిజినేపల్లి : మండలంలోని కారుకొండ తాండ అంగన్ వాడి కేంద్రం లో పోషకాహార దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎం రేణుకా దేవిమాట్లాడుతూ ఈనెల 1నుండి 30 తారీఖు వరకు పోషకాహార మాసోత్సవాలు జరుపుకుంటున్నామని అందులో భాగంగానే ఈరోజు కారుకొండ అంగన్వాడి కేంద్రంలో జరుపుకుంటున్నామని. గర్భిణీలు బాలింతలు. పిల్లలు సమతులఆహారము తీసుకోవాలని. సీజనల్గా దొరికే పండ్లు తప్పనిసరిగా తినాలని ఆకుకూరలు కూరగాయలు రోజు ఆహారంలో ఉండేటట్లు చూసుకోవాలని మరియు చిరుధాన్యాలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీ సమతుల హారము తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం వంతులుగా ఉంటారని ఆమె సూచించారు. కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు యాదమ్మ. హైమవతి .సెక్టార్ మీటింగ్ జరుపుకునందువలన సెక్టార్ అందరు టీచర్లు .తల్లులు ఆశ కార్యకర్తలు,.తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి బాలోత్సవం డివిజన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి డివిజన్ బాలోత్సవం కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవన్ లో జరిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు చెన్నయ్య అధ్యక్షత వహించారు. కమిటీ కన్వీనర్ గా టి చెన్నయ్య, కో కన్వీనర్ గా వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా పాండయ్య ఆంజనేయులు, రాధాకృష్ణ, రాములు, నరేష్, కృష్ణయ్య మహేష్, అజయ్, రాజు, సిహెచ్ మహేష్ లను ఏకగ్రీవంగా అనుకున్నారు. ఈ బాలోత్సవ కమిటీ విద్యార్థులకు సృజనాత్మక విద్యను అందించేందుకు ప్రయత్నిస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివే విధంగా కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అభ్యుదయ భావజాలంతో కూడిన శాస్త్రీయ ఆలోచన దిశగా సరియైన మార్గదర్శకాలతో పిల్లలను పెంచాలని వారు కోరారు. కార్యక్రమంలో బాలోత్సవం రాష్ట్ర బాధ్యులు భూపతి వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య

రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి

నవతెలంగాణ పెంట్లవెల్లి

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి అది పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని మండల మాజీ జడ్పిటిసి చిట్టెమ్మ సురేందర్ గౌడ్, పోతుల వెంకటేశులు విలేకర్ల సమావేశంలో అన్నారు. సొసైటీలో ఉన్న 49 మంది రైతులకు మూడు కోట్ల 26 లక్షల రూపాయలు రుణమాఫీ కాలేదని రాష్ట్రంలో ప్రతి ఒక్క సొసైటీలో రుణమాఫీ జరిగి పెంట్లవెల్లిలో ఎందుకు జరగలేదని పెంట్లవెల్లి రైతుల పట్ల ఎందుకింత నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారో తమకు తెలియజేయాలని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికి పలుమార్లు నిరసనలు వ్యక్తం చేసిన ప్రభుత్వం పట్టించు కోకపోవడం బాధాకరమని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సంబంధిత అధి కారులు రైతులకు రుణమాఫీ జరిగేలా చూడాలని రైతులు బీఆర్ఎస్ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. పెంట్లవెల్లి పెబ్బేరు మెయిన్ రోడ్డు పై కూర్చుని రైతులు ఆందోళనలు చేపట్టి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కష్టపడి పంట పండించే రైతన్నలపట్ల నిర్లక్ష్యం సరికాదని తమకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు చేపడతామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిఏపీఎస్ అధ్యక్షులు విజయ రామారావు, బిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై పాత్రికేయులతో ముఖాముఖి

కొల్లాపూర్ రూరల్ :శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో కొల్లాపూర్ లోని ప్రైవేట్ హోటల్ లో ఆన్లైన్ ద్వారా బాలల లైంగిక వేధింపులు సైబర్ నేరాలపై పాత్రికేయులతో ముఖాముఖి చర్చ నిర్వహించారు. . ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విష్ణు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు, ఆన్లైన్ ద్వారా బాలలపై లైంగిక వేధింపులు బాగా పెరిగాయని వీటి నుంచి ప్రజలు,, పిల్లలు అప్రమత్తంగా ఉండేందుకు పాత్రికేయులు ఉన్నత పాత్ర పోషించాలని పాత్రికేయులతో తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు చైల్డ్ పూర్నోగ్రఫీ బాగా పెరిగిందన్నారు.. ప్రస్తుతం మన దేశంలో 24 రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు పౌర సమాజం పాత్రికేయులు ప్రధాన భూమిక పోషించాలని తెలిపారు.కార్యక్రమంలో కొల్లాపూర్ మండలం సంబంధించిన పాత్రికేయులు ప్రామిక వికాస కేంద్రం సమన్వయకర్త తిరుపాల్ పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటుటీకాలు వేయించాలి..

నవతెలంగాణ వెల్దండ

రైతులు ప్రభుత్వ ద్వారా అందించే గాలికుంటు టీకాలను తప్పనిసరిగా పశువులకు వేయించాలని రచూర్ వీ ఏ ఎస్ నరేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కేస్లి తండ గ్రామ రైతుల పశువులకు గాలికుంటు టీకా కారణం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవ్వువులలో వచ్చే గాలికుంటు టీకాల ముందస్తు జాగ్రత్తగా ప్రభుత్వం ఈ టీకాలు అందించడం జరుగుతుందని ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని వారి వారి పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుప్పగాండ్ల బి ఎం సి అధ్యక్షులు శ్రీను నాయక్, వైద్య సిబ్బంది నరసింహ, బాలు తదితర రైతులు పాల్గొన్నారు

సబ్ జైల్ ను ఆకస్మిక తనికి

- సెక్యూరిటీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ జి సబితా

నవ తెలంగాణ కందనూలు

రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ పట్టణాలోని సబ్ జైల్ ను శ్రీమతి జి సబితా సెక్యూరిటీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ వారు , సందర్శించారు. ఈ సంధర్భంగా జైలు పరిసరాలను వంటగదులను, వారు వన్డే ఆహార పదార్థులు, నిత్యవసర సరుకులు, బాత్రూములు పరిశీలించారు. పరిసరాలను పరి గుభ్రంగా ఉంచుకోవాలి అని జైల్ సూపర్నెంటును ను ఆదేశించారు. ఖైదీలతో సమావేశమై వారి ఆరోగ్య సమస్యలు, ఎవరయినా న్యాయవాదిని పెట్టుకోలేని వారికి జిల్లా న్యాయి సే అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తాం అన్నారు. ఇట్టి కార్యక్రమం లో జైలు సూపర్నెంట్ నాగరాజు సంస్థ సిబ్బంది దేవిక పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది కి ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ తాడూర్

స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లోని 24 గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బందికి బి .పి షుగర్ రక్త పరీక్షలు సోమవారం నిర్వహించి అవసరమైన మందుల పంపిణీ చెశారు.కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డా. ఎ. శ్రీనివాసులు ,క్యాంప్ ను డిప్యూటీ డిమ్ హేఓ డా. వెంకట్ దాస్ తో కలసి ప్రారంభిచారు అనంతరం డీపీవో రామ్ మోహన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఎన్నో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టుచున్న మల్టీపర్పస్ వర్కర్స్ కి తగిన విధంగా గుర్తింపునిస్తూ మెడికల్ క్యాంపు నిర్వహించి వారికి ఆరోగ్యం పట్ల తగు సూచనలు ఇస్తూ వారందరికీ మనో ధైర్యాన్ని నింపడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని కార్యక్రమాన్ని నిర్వాహకులను ఎంపీవో బ్రహ్మ చారి మండలం పంచాయతీ కార్యదర్శులు అందరిని అభినందించారు గ్రామ పంచాయతీ సిబ్బందికి శానిటేషన్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.సంతోష్ ,అభిరామ్ డా సురేష్, అహ్మద్ అలీ కృపమ్మ గ్రామపంచాయతీ కార్యదర్శులు పవన్ వెన్నీ నాశ్రీన్ వినోద్ 24 గ్రామ పంచాయతీల కార్యదర్శిలు సూపర్ వైజర్ లు జ్యోతీ, రజిత, ఫర్మాసిస్ట్, రజినీ లక్ష్మి నారాయణ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు దాసు కార్యదర్శి పవన్ ఆశ కార్య కర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

తక్షణమే పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలి బిఆర్ఎస్వి



కొల్లాపూర్ రూరల్ :ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్, కలర్ మహేష్ మాట్లాడుతూ : రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే పెండింగ్ లో ఉన్న దాదాపు 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని కొల్లాపూర్ ఆర్డీవో కి వినతి పత్రం అంద జేశారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి సంఘం ఆధ్వ ర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్క రించాలని తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు , శ్రీరామ్ , చక్రి నాయుడు, కుందేన పవన్ గౌడ్, రాజు. సురేష్ .తరుణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
మంగళవారం | అక్టోబర్ 01, 2024 | www.navatelangana.com

కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణ శివారులోని బాలికల గురుకుల పాఠశాలలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బాలికల పేరెంట్స్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో దాదాపు 756 మంది విద్యార్థులు విద్యాబోధన అభ్యసిస్తున్నారని విద్యార్థులకు సరిపడా కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్లు లేవని, కేవలం 40 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయని అందులో సగం మాత్రమే వాడుకలో ఉన్నాయని, అవి కూడా అసంపూర్తిగా ఉంటున్నాయని, తాగటానికి మంచినీటి సమస్య ఉందని, విద్యాబోధన చేయడానికి సరిపడే అధ్యాపకులు లేరని, రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడంతో గురుకుల పాఠశాలలో సమస్యలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల ఆవరణలో చెట్లకు తేనెటీగల తెట్టెలు ఉన్నాయని రాబోవు దసరా సెలవుల్లో తేనెటీగల తిట్టెలను తొలగించాలని కోరారు. విద్యార్థినుల సమస్యలు కలెక్టర్ పరిశీలించి దసరా సెలవుల తర్వాత గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని శక్తి పీఠం నుంచి పార్టీలకు అతీతంగా వీహెచ్ పీ ఆధ్వర్యంలో సోమవారం పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు విహెచ్.పి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంకు వచ్చే భక్తులకు స్వామి వారి ప్రసాద లడ్డు వితరణలో ఎద్దు కొవ్వు, చేప నూనె వినియో గించారంటూ భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ప్రతి ఒక్కరీ హృదయాలను గాయ పరిచారని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి పై విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతా నంద్ పురోహిత్, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

మండల్ లెవెల్ కబడ్డీ సెలక్షన్



నవతెలంగాణ - నారాయణపేట

68వ ఎస్ జీఎఫ్ నారాయణపేట మండల్ లెవల్ కబడ్డీ సెలెక్షన్ టూ ట్రోఫీ ఆదివారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియంకు చెందిన విద్యార్థులు ఏ.భీం రాజ్ గౌడ్ 8వ తరగతి, అబ్దుల్ రియాజ్‌లు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పి.ఉమా మనోహర్ గౌడ్, పిఈటి గణేష్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పీ.ఉమామనోహర్ గౌడ్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. మంచిగా ఆడుతూ పాఠశాలకు, జిల్లా కు పేరును తీసుకురావా లని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో సత్తా చాటాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పెన్నులను బహూకరించారు. విద్యార్థులు మండల కమిటీకి ఎన్నిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

పౌర హక్కులపై అవగాహన ఉండాలి

- తహసీల్దార్ దయాకర్‌రెడ్డి



నవ తెలంగాణ - క్రిష్టా

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ దయాకర్‌రెడ్డి అన్నారు. సోమ వారం మండలంలోని మురహార దొడ్డి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఐక్యమత్యం, సోదరభావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, ఏఎస్ఐ సురేంద్రబాబు, ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి, గ్రామ ప్రజలు ఉన్నారు.

పాము కాటుకు ఎద్దు మృతి



నవ తెలంగాణ - ఊట్కూర్

పాముకాటుకు ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అవుసలోనిపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని అవుస లోనిపల్లి గ్రామానికి చెందిన జట్రం పెద్ద కిష్టప్ప తన పొలం దగ్గర ఎద్దును కట్టేశారని తెలిపారు. సోమవారం తెల్లవారు జామున పాము కాటు వేసినట్లు గుర్తించే లోపు ఎద్దు మృతి చెందిందని తెలిపారు. దీంతో దాదాపు రూ.40 వేల నష్టం వాటిల్లిందని ఎద్దు యజమాని జట్రం పెద్ద కిష్టప్ప, గ్రామస్తులు పేర్కొన్నారు. ఒకపక్క గతంలో వర్షం కురవడంతో సరిగ్గా పంటలు పంటలు నష్టం జరుగుతుండగా మరోపక్క ఎద్దు మృతి చెందడంతో మరింత ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క పంట నష్టపోయిన, పాముకాటుతో ఎద్దు మృతి చెందడంతో బాధిత రైతును ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల నాయకులు ప్రవీణ్ కాంత్ కోరారు.

సత్వరమే ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్, అధికారులను ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 35 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యువతలో దాగివున్న..

సృజనాత్మకతను వెలికితీయాలి : కలెక్టర్

- నారాయణపేటలో అట్టహాసంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు



నవతెలంగాణ - నారాయణపేట

యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జాతీయ యువజన ఫెస్టివల్ లో భాగంగా సోమవారం జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్ లో జాతీయ యువజన ఉత్సవాల ఫెస్టివల్‌ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ ఫెస్టివల్‌కు కలెక్టర్, మెజిస్ట్రేట్, జిల్లా స్పోర్ట్స్ చైర్ పర్సన్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ యువజన ఫెస్టివల్ భారతదేశంలో ప్రతి ఏడాది స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించబడే ఒక ముఖ్యమైన పండుగ అని, యువతను ప్రోత్స హించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ యువజన ఉత్సవాలను యువజనోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఫెస్టివల్ ముఖ్య ఉద్దేశం యువతలో దాగివున్న సృజనాత్మకత, సాంస్కృతిక ఆవిష్కరణలను, క్రీడా పోటీలను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. యువతలో జాతీయ భావాన్ని, సామరస్యాన్ని, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక విభాగంలో చిన్నారులు చేసిన భరతనాట్య ప్రదర్శనను చూసి కలెక్టర్ ఆ చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సభాధ్యక్షులు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఈవెంట్‌లో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు వర్క్ షాప్ లో క్రీడా పోటీలు సోషల్ కార్యక్రమాలు, సైన్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన మొదటి స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో రాణించిన వారిని జాతీయస్థాయికి పంపించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి ఘనీ మాట్లాడుతూ యువత పెడ దోవ పట్టకుండా సన్మార్గంలో నడిచి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువత దేశానికి వెన్నుముక అని తెలిపారు. ఈ ఫెస్టివల్ లో గ్రూపు ఫోక్ సాంగ్ లో భాగంగా కోస్గి మండలం ముశ్రీఫా జడ్పీ హెచ్ ఎస్ కు చెందిన విద్యార్థులు మొదటి స్థానం, సోలో ఫోక్ సాంగ్ విభాగంలో దత్తు స్ఫూర్తి డిగ్రీ కాలేజ్ విద్యార్థి మొదటి స్థానంలో నిలిచారు. ఇక సైన్స్ మేళాలో దామరగిద్ద జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఆద్య నాట్యమండలి చిన్నారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.ఓ అబ్దుల్ ఘని, జిల్లా సైన్స్ ఫెయిర్ అధికారి భాను ప్రకాష్, పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్ధన్ రెడ్డి, పల్లె వెంకట్‌రెడ్డి, జిల్లాకు చెందిన పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.





పోరాట యోధుడు సీతారాం ఏచూరి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్



నవతెలంగాణ - మక్తల్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణం కమ్యూనిస్టులతో పాటు భారతదేశానికి తీరని లోటు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్ అన్నారు. సోమవారం మక్తల్ కేంద్రంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను నిశితంగా పరిశీలించి తగిన పరిష్కారాలు చూపేవారని, నేపాల్ కమ్యూనిస్టు ఉద్యమం కూడా తన సలహాలను సూచనలు తీసుకున్నదని పేర్కొన్నారు. ఆయన మరణం చాలా బాధాకరమని అన్నారు. మహా మేధావి ,సిద్ధాంతం పై పట్టు ఉన్న యోధుడు , బహుబాష కోవిదుడు అని అన్నారు. అసాధారణ వ్యక్తిత్వం సాధారణ జీవన శైలీ సీతారాం ఏచూరిది అని అన్నారు . బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాజుల ఆశిరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ మాట్లాడారు. పేదల పక్షాన, నిస్వార్థంగా పని చేస్తూ ప్రజల కోసమే వారి జీవితం అర్పించే వారు కమ్యూనిస్టులని అన్నారు. ఏచూరి తన జీవితమంతా పేదల కోసం, దేశం కోసం అందించడమే కాకా మరణం అనంతరం తన భౌతిక కాయం మెడికల్ కాలేజీకి ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ సంస్మరణ సభలో సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయులు ,బాల్ రామ్ జిల్లా నాయకులు గోవిందరాజ్, భరత్ కుమార్, కాశప్ప, శివకుమార్, మహేష్ కుమార్ గౌడ్, వెంకటయ్య, నరహరి,మహ్మద్ అలీ, బొమ్మన్ పాడ్ బల్‌రామ్, బాలప్ప, శివకుమార్, బాలు, నర్సింహ, సీపీఐజిల్లా నాయకులు నర్సింహ పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించే మాదిరిగా ఈ నెల చివరి తేదీ సోమవారం నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు పలు గ్రామాలను సందర్శించి పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం కుల వివక్ష ఉండేదని, ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను, అంటరా నితనాన్ని, కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని, అందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు ఎస్సీ, ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవె న్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని కులాలకు చెందిన వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ఈ చట్టం విశిష్టత వినియోగించే విదానాలు, ఫోక్సో చట్టం, పౌర హక్కుల రక్షణ చట్టం అమలు చేయు విధానంపై అవగాహన కల్పించారు. వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనం దళితుల భూవివాదాలు మహి ళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగు తుం దన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేర మ న్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు.కార్యక్ర మంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇంగ్లీష్ పదాలపై పట్టు సాధిస్తారు..

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్‌కుమార్, ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయులు గోపాల్



నవ తెలంగాణ - ఊట్కూర్

ఇంగ్లీష్ పదాలపై పట్టు సాధించడం ద్వారా పదాలను తరగతి గదిలో నిత్య జీవితంలో ఉపయోగించి భాషపై విద్యార్థులు ప్రవీణ్యం సాధిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ కుమార్ , ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయులు గోపాల్ అన్నారు. సోమవారం మండలంలోని బిజ్వార్ గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు స్పెల్లింగ్ బి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టుల అంశాలను స్పెల్లింగ్ బీ పై పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గోపాల్ ఆధ్వర్యంలో స్పెల్లింగ్ బీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు చెందిన విద్యార్థులతో 17 టీం లుగా విభజించి పాఠ్యపుస్తకాలు ఉన్నటువంటి పదాలను అడిగారు. అందులో ఎక్కువ పదాలను సరిగా పదాలు చెప్పిన మొదటి బహుమతి , రెండో బహుమతికు రెండు టీంలు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ పుస్తకంలోని పదాలపై పట్టు సాధించడం ద్వారా ఆ పదాలను తరగతి గదుల్లో నిత్య జీవితంలో సందర్భనుసారంగా పదాలను ఉపయోగించి బాషాపై ప్రావీణ్యం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం కిషోర్ కుమార్ , రమేష్ , నాగరాజ్ , గజలప్పతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

డీఎస్సీలో స్వప్నకు..
జిల్లా మొదటి ర్యాంకు

నవ తెలంగాణ - ఊట్కూర్

2024 డీఎస్సీ ఫలితాలను సోమవారం విడుదల చేయగా అందులో జిల్లా మొదటి ర్యాంకును మండలంలోని కొల్లూర్ గ్రామానికి చెందిన స్వప్న స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ విభాగంలో 83.3 మార్కులతో మొదటి ర్యాంకు సాధించారు. మొదటి ర్యాంకు సాధించడం పట్ల భర్త రామకృష్ణారెడ్డితో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



భూములు ఎడారిగా మారే ప్రమాదం ..

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ - నర్వ

నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి కృష్ణ నది బ్యాక్ వాటర్‌ను తీసుకెళ్లడం ద్వారా భూత్పూరు, సంగంబండ రిజర్వాయర్ల కింద ఉన్న పంట పొలాలు ఎడారిగా మారే పరిస్థితి ఉందని బీ ఆర్ ఎస్ నర్వ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్వ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి జీవో నెంబర్ 14 ద్వారా భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు. ఈ రిజర్వాయర్ నుంచి నారాయణపేట - కొడంగల్‌కు నీటిని తీసుకువెళ్తే భూత్పూర్ రిజర్వాయర్ కింద ఉన్న గ్రామాల ఆయకట్టు ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. దశాబ్దాలుగా వివక్షకు గురికాబడి కేవలం మెట్ట పంటలతో జీవనం సాగిస్తున్న మక్తల్ నియోజ కవర్గంలోని మక్తల్, నర్వ, అమరచింత మండలాల రైతులకు గత 8 సంవత్సరాల నుంచి దాదాపు 40 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న బీమా ప్రాజెక్టులో అంతర్భాగమైన రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం భూత్పూర్ రిజర్వా యర్ 1.3 టీఎంసీల నీటి నిల్వసామర్థ్యంతో నిర్మించి దాదాపు 40 వేల ఎకరాలకు ఆయకట్టును నిర్ణయించి నీటిని అందించడం జరుగుతుందన్నారు. ఇప్పుడు కొత్తగా జీవో నెంబర్ 14 ద్వారా భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని నారాయణపేట - కొడంగల్‌కు తరలించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నిర్ణయానికి బదులుగా కృష్ణానది బ్యాక్ వాటర్ నుంచి నీటిని తీసుకు వెళ్లడంతో అక్కడి రైతులతో పాటు ఇక్కడ ఉన్న రైతులకు కూడా న్యాయం జరుగుతుందన్నారు. దీనిపై ముఖ్యమంత్రి , నీటిపారుదల శాఖ మంత్రులతో పాటు ప్రత్యేకంగా ఈ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ఈ నిర్ణయాన్ని పునరాలోచించి నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూత్పూర్ రిజర్వాయర్ నుంచి కాకుండా జూ రాల బ్యాక్ వాటర్ నుంచి తీసుకొని వెళ్తే ఈ ప్రాంతానికి న్యాయం చేయగలిగిన వారవుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు బయలుదేరిన నాయకులు



నవ తెలంగాణ - ఊట్కూర్

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ జరిగే పీడీఎస్‌యూ 50వ స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేసేందుకు మండల పరిధిలోని బి జ్వార్ గ్రామం నుంచి ప్రత్యేక వాహ నంలో పీడీఎస్‌యూ నాయకులు బ యలు దేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అనిల్ , రమేష్ , కృష్ణ , పరమేష్ ,ఆంజనేయులు, పరశురాం , ప్రవీణ్ , రాజు , గోపాల్ , తిరుపతి , ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

దుర్గామాత విగ్రహ ఏర్పాటుకు విరాళం



నవతెలంగాణ - నర్వ

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని కర్రెమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసే దుర్గామాత నవరాత్రి వేడుకల కోసం సోమ వారం బీ ఆర్ ఎస్ మండల నాయకుడు దండు అయ్యప్ప రూ.31 వేలు ఆర్థిక సహాయాన్ని నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రులు ఆనందంగా సంతోష కర వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. యువత చదువు, క్రీడల్లో రాణించి, సామాజిక క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు పెద్దింటి ఆంజనేయులు, బొజ్జన్న,రాము,పరశురాములు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
మంగళవారం | అక్టోబర్ 01, 2024 | www.navatelangana.com

ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలి : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, ప్లాట్స్ కబ్జా, ఇతర అంశాల పై ఫిర్యాదులు రావడం జరిగి ందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించేలా పని విధానం ఉండాలన్నారు. భూ వివాదాలకు సంబంధించి 06 ఫిర్యాదులు, ప్లాట్స్ కబ్జాకు సంబంధించి 02 ఫిర్యాదులు, ఇతర అంశాలకు సంబంధించి 03 ఫిర్యాదులు అందాయని తెలిపారు. చట్ట వ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

'ప్రజావాణి'తో త్వరగా సమస్యలు పరిష్కారం : కలెక్టర్

- ప్రజావాణికి 42 దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 42 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస రావు, నర్సింగ్ రావు, ఆర్డీఓ రామచందర్‌లతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా మహిళా చట్టాలను అమలు చేయాలి

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్. అరుణ జ్యోతి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పకడ్బందీగా మహిళా చట్టాలను అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షు రాలు ఆర్. అరుణ జ్యోతి అన్నారు. సోమవారం ఐద్వా 2వ జిల్లా మహా సభలలో ఆమె మాట్లాడుతూ మహిళలకు అనేక రకాల చట్టాలు ఉన్నప్పటికీ నేటికీ లైంగిక వేధింపులు, దాడులు, దౌర్జన్యాలు , హత్యలు పెరుగుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు సంబంధించిన కొన్ని చట్టాలు గ్రామీణ స్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, పాలకులు గత ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా సంక్షేమం కోసం ప్రజా పాలన ప్రభుత్వమని చెబుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోతోందని వాపోయారు. 6 గ్యారంటీల పథకంను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు రూ.2500 నగదు చెల్లిస్తామని నేటికి అమలు చేయలేదని అన్నారు. మహిళలు ప్రొష్టికాహార లోపం లేకుండా చూసు కోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. దీంతో రక్తహీనత జబ్బులతో అనేక మంది గర్భిణీలు బలహీనంగా ఉన్నట్లు ఇటీవల ప్రభుత్వ ఇచ్చిన నివేదికలో స్పష్టమైందని పేర్కొన్నారు.

ఐద్వా నూతన జిల్లా కమిటీ ఎన్నిక ..

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నూతన కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి ఆధ్వ ర్యంలో కమిటీని ప్రకటించింది. జిల్లా అధ్యక్షురాలిగా ఎమ్మెలమ్మ, జిల్లా కార్య దర్శిగా ఏ. నర్మద , జిల్లా ఉపాధ్యక్షులుగా రత్నమ్మ, పద్మ జిల్లా సహాయ కార్యద ర్శులుగా సమీరా, జయలక్ష్మి , 11 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా సుజాత, దేవమ్మ రాధ, మరియమ్మ, మాధవిలతో పాటు తదితరులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. జిల్లా కార్యదర్శి ఏ నర్మదా మాట్లాడుతూ అన్ని మండల కేంద్రా లలో ఐద్వా ఆధ్వర్యంలో ఆడపిల్లను పుట్టనిద్దాం... బతకనిద్దాం... ఎదుగా నిద్దాం...అనే నినాదంతో బతుకమ్మ సంబురాలు చేయాలని పిలుపు నిచ్చారు. అక్టోబర్ 21, 22, 23 తేదీలలో కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శివమ్మ,పావని, సుజాత, లక్ష్మి,రాధా పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ - గట్టు

మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా గ్రామ స్వరాజ్యం కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గాంధీజీ కలలు గన్నా రామరాజ్యం గ్రామ స్వరాజ్యం ద్వారా సాధ్యం అనే అంశాపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న జ్ఞాన సంప దను వెలికి తీసేందుకు గ్రామ స్వరాజ్ కమిటీ చాలా కృషి చేస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హృదయ రాజు అన్నారు . గ్రామ స్వరాజ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే వ్యాసరచన పోటీకి సహకరించిన బృందానికి గ్రామ స్వరాజ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్వరాజ్ కమిటీ గట్టు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె ఎస్ డీ రాజు ,కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లలో నమోదైన కేసులలో శిక్షల శాతం పెంచాలి

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదై చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలలో బాగంగా సోమవారం ఎస్పీ కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్షా నిర్వహించారు. అందులోని భాగంగా పోలీస్ స్టేషన్ ల వారీగా కోర్ట్ డ్యూటీ అధికారుల పనితీరును పరిశీలించారు. ఈ సదర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చార్జిషీట్ అయిన కేసులలో త్వరగా సీసీ నెంబర్‌లు పొందాలని అన్నారు. గ్రేవ్ కేసులు అక్విట్ అయితే అయితే అధికారులకు తెలిపి వెంటనే పైకోర్టుకు అప్పీల్ చేయాలని సూచించారు. సెషన్స్ కోర్టు పరిధిలో ట్రయల్ నడిచే పోక్సో, రేప్, మర్డర్ తదితర కేసులను టార్గెట్గా పెట్టుకుని నేరస్తులకు శిక్షలు పడే విధంగా సాక్షులు మోటివేట్ చేయాలనీ సూచించారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలని, క్రిమినల్ జస్టిస్ సిస్టం సిసిటిఎన్ఎస్/కోర్టు మానిటరింగ్ సిస్టం లో కోర్టులో జరుగు ప్రాసెస్ సీసీడీలు సమన్స్ వారెంట్స్, ప్రతి రోజూ క్రమం తప్పకుండా ఎంట్రీ చేయాలని సూచించారు. చార్జిషీట్ కేసులలో కన్విక్షన్ రేటు పెంచాలని, దీని ద్వారా ప్రజల్లో డిపార్ట్మెంట్ పై మంచి అబి ప్రాయం కలుగుతుందని, క్రైమ్ రేట్ తగ్గుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కన్విక్షన్ రేటు పెంచాలని సూచించారు. సమన్స్, వారెంట్స్ పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. శిక్షల శాతం పెంచేందుకు కోర్టు డ్యూటీ అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేస్తూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ ఎస్సై రజిత, కోర్టు లైసన్ ఏ .ఎస్సై ప్రసాద్, హెడ్ కానిస్టబుల్స్ పరమేష్, సాయి బాబా, లక్ష్మణ్ కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) వీ. లక్ష్మీనారాయణ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వీ. లక్ష్మీనారాయణ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్‌కు చేరుకుని బాధ్యతలు చేప ట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ బీ.ఎం. సంతోష్‌ను క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంతకు ముందు జీహెచ్ఎంసీ, హైదరాబాదులో ల్యాండ్ అక్విజేషన్ విభాగంలో పనిచేసి జిల్లాకు అదనపు కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు. ప్రస్తుతం అదనపు కలెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాసరావు యధావిధిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ అక్విజేషన్ గా బాధ్యతలు నిర్వహిస్తారు. కలెక్టరేట్ ఏ.ఓ. వీరభద్రప్ప కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికా రులు అదనపు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామ ప్రాథమిక పాఠశాల వద్ద డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్నదని, ఈ విషయం తెలుసుకున్న మాచర్ల గ్రామ స్పెషల్ అధికారి , ఎంఈఓ నల్లారెడ్డి సోమవారం పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మురికి నీటితో విద్యార్థులకు రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే డ్రైనేజీ కాలవ ఏర్పాటు చేసి నీటిని తొలగించే మార్గం ఏర్పాటు చేయిస్తానని అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో నీటి సంప్‌కు పాఠశాల ఆవరణలో పంప్‌కు తీసిన గుంతను ఏర్పాటు చేసే అది మధ్యలోనే ఆఫ్ చేసిన దానిని ఎంఈఓ పరిశీలించారు. ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ కు రఘుకు సూచించారు. విద్యార్థులు ఈ సంపులో పడితే జరగరాని ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, పంచాయతీ కార్యదర్శి మున్నె నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను బహిష్కరించాలని .. నిరాహార దీక్ష



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో మత్తుపదార్థాలను బహిష్కరించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ చౌరస్తాలో నడిగడ్డ ప్రాంతంలో డ్రగ్స్ మత్తు పదార్థాలను తరిమికొట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసి ఒక్క రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్ష కార్యక్ర మాన్ని జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో యదేచ్ఛగా నిషేధిత డ్రగ్స్, గంజాయి,మత్తు పదార్థాలు రాజ్యమేలుతున్నాయని, వాటిని అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని, నడిగడ్డ ప్రజలకు అవగాహన కల్పించేందుకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరాహార దీక్ష కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చాలాచోట్ల గ్రామాల్లో కల్తీ కల్లులో ఆల్ప్రాజోలం, సీహెచ్, డైజోఫాం వంటి మత్తు పదార్థాలను కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, నిషేధిత డ్రగ్స్ మత్తు పదార్థాలు కలవడంతో కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, మత్తు పదార్థాలు వాడడం ద్వారా విచక్షణ రాహిత్యాన్ని కోల్పోయి, ఉన్మాదిగా మారి అఘాయిత్యానికి పాల్పడి, అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొందని, జిల్లాలో మహిళలపై ఘోరాలు జరుగుతున్నా అధికారం పార్టీ నాయకులు వారి స్వలాభం కోసం ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలను బహిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దీనిపై సంబంధిత అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు త లొగ్గకుండా బాధ్యతగా పనిచేసి సమాజ హితానికి పాటు పడాలని కోరారు. ఈ విషయంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేసి నార్కోటిక్ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయుటకు భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

వివిధ పార్టీల నాయకుల సంపూర్ణ మద్దతు..

మత్తు పదార్థాలను బహిష్కరించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టిన జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌కి సీపీఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రా రెడ్డి, పట్టణ అధ్యక్షులు బండల వెంకట్రాములు, చిత్తారి కిరణ్, విశ్వహిందూ పరిషత్ ఎర్ర జనార్ధన్, టీఆర్ఎస్ నాయకులు సునంద్, మహమ్మద్ రఫీ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి లవన్న, గద్వాల మండల నాయకులు జమ్మిచేడు గౌని శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, ఇంతియాజ్, గోపాల్ , మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, నజూముల్లా, కార్యదర్శి తిమ్మప్ప, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్, ఉపాధ్యక్షులు అడివి ఆంజనేయులు, ఆంజనేయులు కార్యదర్శి రాము, గట్టు మండల అధ్యక్షులు బలరాం నాయుడు ఉపాధ్యక్షులు దయాకర్, మల్దకల్ మండల నాయకులు మీసాల కిష్టన్న, చిన్న రాముడు, లక్ష్మన్న, నేతన్న, రమేష్, కృష్ణ, కే.టీ.దొడ్డి మండల నాయకులు విజయ్, భీమన్ గౌడ్, సుభాష్, సామేల్, స్వామి, గట్టు మండల నాయకులు జమ్మన్న, రఘుపతి, వీరన్న, వెంకటప్ప, ధరూర్ మండల నాయకులు జమ్మన్న, మల్దకల్, శివన్న, ఎల్లప్ప, మహాలింగప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భవనం అద్దె చెల్లించలేదని..
పాఠశాలకు తాళం



ఇటిక్యాల - నవతెలంగాణ

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను అద్దె భవనంలో కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. 9 నెలల నుంచి ఆ భవనానికి అద్దె చెల్లించలేదని, ఇంటి యజమాని అద్దె రాకపోవడంతో భవనం యజమాని ఎంజీ కృష్ణ సోమవారం పాఠశాల గేట్‌కు తాళం వేశారు. అనంతరం పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రామాంజనేయులు స్పందించి చరవాణిలో ఉన్నత అధికారులకి సమాచారం ఇవ్వడంతో అధికారులు స్పందించి యజమాని ఎం జి కృష్ణ తో రెండు, మూడు రోజులలో 9 నెలల అద్దె చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో పాఠశాల గేట్‌కు తాళం తీశారు. దీంతో ఉపాధ్యాయులు పాఠశాల లోపలికి వెళ్లారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి..

- ఆస్పత్రి మార్చురీలో మృతదేహం

నవతెలంగాణ - మల్దకల్



నవతెలంగాణ - గట్టు

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని ఆస్పత్రిలో చేర్పిస్తే చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన సంఘ టన చోటుచేసుకుంది. గద్వాల రైల్వే పోలీస్, పట్టణ పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం.. అనారోగ్యంతో గద్వా ల రైల్వే స్టేషన్‌లో తీవ్ర ఆయాసంతో ఇబ్బం దులు పడుతున్న సమయంలో గద్వాల రైల్వే పోలీస్, పట్టణ పోలీస్ అధికారులు కలిసి పరశురాముడును చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఏరియా ఆస్ప త్రిలో ఆదివారం చేర్పించారు. రాత్రి సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలి పారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. రైల్వే పోలీస్, పట్టణ పోలీస్ అధికారులు పరశురాముడు మృతదేహాన్ని బంధు వులకు అప్పజెప్పుటకు అడ్రస్ నిమిత్తమై గద్వాల పట్టణ పోలీస్ అధికారులు వ్యవ ప్రయాసాలు పడుతున్నారు. ఆధార్ కార్డ్ అడ్రెస్ ఆధారంగా మండలంలోని ఎల్కూరు గ్రామస్తుడిగా గుర్తించినప్పటికీ, ఈయన కాకులారం గ్రామానికి సంబంధించిన వ్యక్తిగా గ్రామ స్తుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ మృతదేహాన్ని ప్రభుత్వా ఆసుపత్రికి పోయి గుర్తుపట్టాలని రైల్వే పోలీస్, పట్టణ పోలీస్ అధికారులు సూచించారు.

ఉపసర్పంచ్‌ల సంఘం ..
మాజీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని పాల వాయి గ్రామానికి చెం దిన ఉపసర్పంచ్ సంఘం మాజీ జిల్లా అధ్య క్షుడు రంజిత్ కుమార్‌ను దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర వ్యవస్థా పకుడు కాశపోగు జాన్ సోమవారం ఘనంగా సన్మాని ంచారు ఈ నెల 27న హైదరా బాద్‌లోని రవీంద్ర భారతి లో నిర్వహించిన దళిత జర్నలిస్ట్ చైతన్య సభ కార్యక్రమానికి ఉపసర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎస్.రంజిత్‌కుమార్ కొంత అనివార్య కారణాల వల్ల సభకు హాజరు కాకపోవడంతో సభా కార్యక్రమానికి సహకరించిన విధానాన్ని గౌరవించి గద్వాల పట్టణంలోని జిల్లా బహుజన అభివృద్ధి కార్యాలయంలో రాష్ట్ర దళిత జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు ఆయన్ని పూల మాల, శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు.రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర దళిత జర్నలిస్ట్ చైతన్య సభను విజయవంతం అయిన సందర్భంగా అందుకు ముఖ్య పాత్ర పోషి ంచిన రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్, రాష్ట్ర , జిల్లా కమిటీసభ్యుల శ్రమను గుర్తించి రాష్ట్ర అధ్యక్షుడిని జిల్లా ఉపసర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎస్.రంజిత్ కుమార్ శాలువా, పూలమాలతో సన్మాని ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ లక్ష్యాలను, డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దళిత జర్నలిస్ట్‌లకు అన్ని రంగాల్లో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్య క్షుడు బీరెల్లి దానయ్య, జర్నలిస్ట్‌లుతాటికుంటకె.తిరుమల్, ఎస్.తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బతుకమ్మ పండుగ

గట్టు : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ గుంటి గోపులాత ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలోని బతుకమ్మ పండుగను నిర్వహించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా పాఠశాల ఆవరణంలోని విద్యార్థుల చేత ఆటలు పాటలు డాన్స్ చేత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ - గట్టు

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని వ్యక్తి మృతి మృతి చెందిన ఘటన మండలంలోని గొర్లకన్ దొడ్డి గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. గట్టు ఎస్సై మల్లేష్ కథనం మేరకు..రాయిచూర్ జిల్లా కురిడి గ్రామానికి చెందిన చిన్న (30) తాటికొండ గ్రామానికి వెళుతుండగా.. తుమ్మిళ్ల్ గ్రామానికి చెం దిన మల్లికార్జున్ గొర్లఖాన్దొడ్డి గ్రామంలో ఉంటూ పొలం పను లు ముగిం చుకొని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యంలో రెండు బైకులు ఢీకొ న్నాయి. దీంతో చిన్నకు తలకు బల మైన గాయం కావడంతో ఆయన్ని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వా రా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. అక్కడ చికిత్స పొం దుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలి పారు. చిన్నా తండ్రి తిమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది : ఎంఈఓ



నవ తెలంగాణ - కిష్టా

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నత మైనదని, ఆ పదవిని స్వీకరించిన ప్రతి ఒక్కరూ చిరస్థా యిగా సమాజంలో నిలిచిపోతారని ఎంఈఓ నిజాముద్దీన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తంగడిగి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాలలో ఏర్పాటు చే సిన ఉద్యోగ విరమణ పొందిన ప్రాథమికోన్నత పాఠ శాల ఉపాధ్యాయుడు సిద్ధలింగప్ప పాటి ల్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘన ంగా వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయులు సిద్ధ లింగప్ప పాటిల్ పదవీ విరమణ పొందిన నేపథ్యంలో పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పా టు చేసి విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సత్క రించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్ర మైనదని, విద్యా ర్థులను ఉన్న తులుగా తీర్చిది ద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవ లేనిద న్నారు. తోటి ఉపాధ్యాయులు మా ట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉపా ధ్యా యుడు ఈ పాఠశాలలో చాలా కాలం పనిచేసి విద్యార్థులకు సేవలందించారని అన్నారు. అంకితభావంతో పనిచేసి విద్యార్థుల, పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించడం ఆనం దంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్స రాలుగా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యా యులు పదవీ విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగ నిర్వహణలో తప్ప దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, పీఆర్టీయూ నాయకులు, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.